# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 19, సెప్టెంబర్ 2025







## వన్యప్రాణుల సంరక్షణ కోసం కృషి చేయాలి

* జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

వన్యప్రాణుల సంరక్షణ కోసం కృషి చేయాలని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ అన్నారు. గురువారం డిపిఓ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌తో కలిసి వన్యప్రాణులకు సంబంధించిన కేసులలో శిక్షలకు సంబంధించి టాస్క్ ఫోర్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వన్యప్రాణులకు సంబంధించి వివిధ కేసులు త్వరగా పరిష్కారం అయ్యేలా చూసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం టాస్క్ ఫోర్స్ పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు పోలీస్ అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ ఎఫ్డిఓ సుశాంత్ సుఖదేవ్, సిబ్బంది ముసవీర్, ఝాన్సీ రాణి, సద్దాం పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

# నేడు జీఎం కార్యాలయాల ముట్టడి





- 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలి
- సింగరేణి క్యాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య

మందమర్రి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

మందమర్రి ఏరియా కాసిపేట 2వ గనిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి ఆధ్వర్యంలో గురువారం రోజు గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య మాట్లాడుతూ శుక్రవారం నాడు సాయంత్రం 4 గంటలకు మందమర్రి ఏరియా జిఎం ఆఫీస్ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి వచ్చిన లాభాల నుండి 35 శాతం లాభాల వాటాను వెంటనే కార్మికులకు చెల్లించాలని, సొంత ఇంటి పతాకం, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు చెల్లించాలని, మైనింగ్ స్టాఫ్ మరియు ట్రేడ్ మేన్స్ సర్వీస్ లో సూటబుల్ జాబ్, కార్మికుల మారు పేర్ల సమస్య, డిస్మిస్ కార్మికులకు సమస్యలు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, సీ అండ్ ఎండి, డైరెక్టర్ల స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం ఒప్పుకున్న అనేకమైన పెండింగ్ సమస్యలను అగ్రిమెంట్లు చేయకుండా, సర్క్యులర్లు ఇవ్వకుండా కాలయాపన చేయడం వల్లే స్ట్రక్చర్ మీటింగ్‌లను బైకాట్ చేయడం జరిగిందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు మిగతా 2లో..

## క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి

* శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్

నస్పూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

సింగరేణి క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇంటర్ డిపార్ట్మెంటల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ (ఇండోర్, అవుట్‌డోర్)లో శ్రీరాంపూర్ ఏరియా నుంచి కంపెనీ స్థాయి పోటీలకు ఎంపిక అయిన ఉద్యోగులకు శ్రీరాంపూర్ జీఎం క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం వార్షిక క్రీడల్లో భాగంగా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడాకారులు అందరూ అందుబాటులో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను ప్రదర్శించాలని, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని, సీనియర్ క్రీడాకారులు యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర రెడ్డి, డివైపిఎం దేవేందర్ రెడ్డి, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ పాల్ సృజన్, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎం కొమురయ్య, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసయ్య, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, ఇండోర్ కెప్టెన్ తోట సురేష్, కబడ్డీ కెప్టెన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## వందే భారత్ రైలు హాల్టింగ్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ

కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ఇటీవల నాగపూర్ సికింద్రాబాద్ వందే భారత్ రైలును కాగజ్‌నగర్ పట్టణంలో హాల్టింగ్ చేస్తూ రైల్వే శాఖ ప్రకటించింది. దీనిలో భాగంగా గురువారం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్లో మొదటి రోజు వందే భారత్ రైలు మిగతా 2లో..



# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు ఏరియా జిఎం కార్యాలయం ముట్టడి

(మొదటిపేజీ తరువాయి)

రావాల్సిన సుమారు 43 వేల కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త బొగ్గు బావులు తెప్పిచ్చి సంస్థ ఎదుగుదలకు మరియు కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం దృష్టి పెట్టాలన్నారు. స్ట్రక్చర్ స్థాయి సమావేశంలో యాజమాన్యం ఒప్పుకున్నా సమస్యలన్నిటిపై వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజులలో అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ బ్రాంచ్ ఇన్చార్జి సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నరసయ్య అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బొద్దుల వెంకటేష్ వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ కృష్ణ చారి కమిటీ సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, రాజకోమారయ్య,నీలయ్య అంజద్ ఖాన్ అరుణ్, నర్సి రెడ్డి రత్నం నవీన్, లింగమూర్తి, వేణుగోపాల్, సాగర్ కార్మికుల పాల్గొన్నారు.

**నస్పూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, గత ఆర్థిక సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలు ప్రకటించాలని నేడు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముట్టడిని కార్మికులు జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె 7, ఎస్సార్పీ 3 గనుల పై నిర్వహించిన గేట్ మీటింగ్ లకు ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదాలతో కలిసి హాజరై మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని, సింగరేణి డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగి నెల రోజులు గడిచినప్పటికీ, ఇప్పటి వరకు యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించకుండా జాప్యం చేయడంలో ఉన్న ఆంతర్యం ఏంటని, గుర్తింపు సంఘంతో గత స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లపై ఆరు నెలలు గడుస్తున్నా నేటి వరకు సర్క్యులర్లు జారీ చేయలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోతుక్కూరి కొమురయ్య, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి సంపత్, పిట్ కార్యదర్శిలు మురళి చౌదరి, మారపల్లి సారయ్య, నాయకులు జాడి రాజ్ కుమార్, తౌటం మల్లేష్, పవన్, ఆడేపు సురేష్, మోహన్, శ్రీనివాస్, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

## వందే భారత్ రైలు హాల్టింగ్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ

(మొదటిపేజీ తరువాయి)

హాల్టింగ్‌ను అదిలాబాద్ జిల్లా ఎంపీ గోడెం నగేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోడెం నగేష్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతమైన నియోజకవర్గ వ్యాపారస్తులకు ప్రజలకు అందుబాటులో హైదరాబాద్ పట్టణానికి వెళ్ళడానికి ఎంతో ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు. గత కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న ప్రజల కోరిక ఎట్టకేలకు నేటితో నెరవేరిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సిరిపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, ప్రముఖ వ్యాపారవేత్తలు, యువకులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్

## రోడ్లపైకి పశువులు వదులుతే గోశాలకు తరలింపు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ, బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై సంచరిస్తున్న పశు వులతో ప్రమాదాలు సంభవిస్తున్నందున జిల్లా కలెక్టర్ ప్రత్యేకాధికారి జారీ చేసిన ఆదేశాల మేరకు, వాటిని గోశాలకు తరలించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల్లోగా యజమానులు తమ పశువులను తోలుకెళ్లాలని, ఆ తరువాత రోడ్లపై సంచరిస్తున్న వాటిని గోశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పశువులను తిరిగి అప్పగించడం కుదరదని తెలిపారు. కావున పశువులు యజమానులు సహకరించి రోడ్లపై రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినారు.

## ప్రతి సంఘ సభ్యురాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలి

**లింగాపూర్ సెప్టెంబర్18 ప్రభాతవార్త**

లింగాపూర్ మండల కేంద్రంలో జై జగదాంబ మండల మహిళా సమైక్య సమావేశం మండల అధ్యక్షురాలు గెడం సుశీలబాయి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం సూర్యకాంత్ మాట్లాడుతూ గ్రామ సంఘాల వారిగా విశ్లేషణ చేసి ప్రతి సంఘ సభ్యులు ప్రతినెల సంఘంలో పొదుపు చేసే విధంగా చూసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో సభ్యులు లబ్ధి పొందే విధంగా కృషి చేయాలి, సంఘంలో ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యి ఇల్లు కట్టలేని స్థితిలో ఉన్న సభ్యులకు సిఐఎఫ్ బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇల్లు కట్టే విధంగా కృషి చేయాలి వయస్సు పైబడిన వృధాప్య మహిళల కిశోర బాలికల వికలాంగులతో కొత్తగా గ్రూపులు తయారుచేసి వారికి రుణాలు ఇచ్చి వ్యాపారాలు చేసే విధంగా ప్రోత్సహించి జీవనం కొనసాగే విధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలి, మహిళా శక్తి పథకంలో భాగంగా కోడి పిల్లలు ఇవ్వడం జరుగుతుంది ప్రతి సభ్యురాలు వాటిని పోషించి ఆర్థిక అవసరాలు తీర్చి అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఈ సమావేశంలో తెలపడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ సంఘాల లీడర్లు మడవి కన్ని బాయి జాదవ్ అనిత సీసీలు కైలాస్ స్వర్ణ మీనా వివోఏలు జాదవ్ బాబూలాల్ ఆడే బాలు జగ్నాక్ జ్యోతిరామ్ మడవి సొనుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దస్నాపూర్‌లో వైద్య శిబిరం

**వేమనపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



మండలంలోని దస్నాపూర్ గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ, భారీ వర్షాలు పడ్డ కారణంగా నీరు కలుషితం అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నందున గ్రామా ప్రజలు అందరు త్రాగునీరు గోరు వెచ్చగా వేడి చేసుకొని చల్లార్చి త్రాగాలని సూచిస్తూ కాలనుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహనా కల్పించడంతో పాటు అవసరమైన వారికి మందులు అందజేసామన్నారు. ఇట్టి వైద్య శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ ఎమ్.లింగయ్య, ఎఎన్ఎం రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రజిత, ఆశ సుజాత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

**సారంగాపూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం మండల కాంగ్రెస్ నాయకులు ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సారంగాపూర్ మండల తాసిల్దార్ సంధ్యారాణికు సారంగాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది ,మరియు మాజీ జడ్పిటిసి సభ్యులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి కలిసి శాలువాతో సన్మానం చేసినారు. సారంగాపూర్ తాసిల్దార్ సంధ్యారాణి మాట్లాడుతూ సారంగాపూర్ మండలంను అభివృద్ధి పథంలో నడుపుతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడెల్లి టెంపుల్ డైరెక్టర్ బట్టు భోజన్న, కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, మాజీ సర్పంచు రవీందర్ రెడ్డి,సారంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బునాది మధుకర్, మిర్ద సాయన్న, వంగ భూమా రెడ్డి,నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.






## క్యూఆర్ కోడ్ స్టిక్కర్ల ఆవిష్కరణ

**బోథ్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో డాడీస్ రోడ్ యాప్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఆటోమేటిక్ ఎమర్జెన్సీ సేవల కొరకు ప్రారంభించిన రోడ్ యాప్ స్టిక్కర్లు ప్రమాదాలు జరిగినప్పుడు ఈ యొక్క యాప్ ద్వారా ప్రమాదం జరిగిన చోట నుండి దగ్గర్లో ఉన్న ఎమర్జెన్సీ 108, 100లకు ఆటోమేటిక్‌గా వారికి కాల్ అలాగే మెసేజ్ వెళ్లడం జరుగుతుందని తెలిపారు. కనుక ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.



## రోడ్డుకు మరమ్మతులు చేసిన ఆటో డ్రైవర్లు

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మండలం కేంద్రంలోని ప్రధాన రహదారి అయిన శివాజీ చౌక్ ఆవరణలో భారీ వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా పాడైపోయింది. స్వచ్ఛందంగా బజార్‌హత్నూర్ ఆటో యూనియన్ తరుపున ఆటో డ్రైవర్లు తమ స్వంత డబ్బులతో మోరం వేయించి గురువారం రోజున మరమ్మతు చేయడం జరిగింది. ఇందులో ఆటో యూనియన్ ప్రెసిడెంటు అజాం ఖాన్, రాజు, శాంతమన్, అజ్మత్, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ పోటీలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సీనియర్, జూనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ ఈనెల 26 నుండి 29వ తేదీ వరకు హైదరాబాదులోని ఖైరతాబాద్‌లో జరుగుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.బాలరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రాజన్న తెలిపారు. ఖైరతాబాద్ లోని ఆనంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్పోర్ట్స్ అకాడమీ ఆడిటోరియంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. పురుషులు, మహిళలు, వెటరన్ పురుషులు, మహిళలకు సింగిల్స్ పోటీలు అలాగే జూనియర్ (అండర్ 18) యూత్ (అండర్ 21) బాలురు, బాలికలకు సింగిల్స్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలలో పాల్గొనాలనుకునేవారు ఈనెల 23వ తేదీలోగా తమ ఎంట్రీలను పంపించాలని వారు కోరారు. వివరాలకు 9440010404 మొబైల్‌ను సంప్రదించాలని వారు కోరారు.



## మిషన్ ఉంది కానీ అందులో పేపరు లేదు

**బోథ్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసీజీ మిషన్ ఉన్న ఈసీజీ తీయడానికి అందులో పేపరే కరువైంది. వివరాల్లోకి వెళితే బుధవారం మధ్యాహ్నం సమయంలో ఒకరు చాతి నొప్పితో ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ ఉన్న డాక్టర్ సిబ్బందిని ఈసీజీ తీయమని చెప్పగా మిషన్ ఉంది కానీ అందులో తీయడానికి పేపర్ లేదని తెలపడంతో అక్కడున్న ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బాధితుడు కుటుంబీకులు ఆదిలాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్లి ఈసీజీ తీయించగా హార్ట్ ఎటాక్ గుర్తించడం జరిగింది. ఇది తెలిసిన వారి కుటుంబీకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని బాధితుడికి హార్ట్ ఎటాక్ రావడంతో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో రెండు స్టంట్ లు వేయించారని తెలిపారు. పేరుకు నియోజకవర్గం లోని పెద్ద ఆసుపత్రి కానీ ఏ ఒక్క పరికరాలు కూడా లేకుండా పోయిందనీ ప్రతి చిన్నదానికి ఆదిలాబాద్ రిమ్స్ కి రిఫర్ చేయడం జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు రాజకీయలు కుళ్ల కుతంత్రాలతో అందుబాటులో ఉన్న ఆసుపత్రి వైద్యాన్ని ప్రజలకు సక్రమంగా అందనివ్వట్లేదని గ్రామస్తులు మొరపెుస్తున్నారు. ఇకనైనా వారి వారి రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల శ్రేయస్సు కోరి మండలన్ని అన్ని విధాల ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏడో రోజుకు చేరిన ఆశ్రమ పాఠశాలల వర్కర్ల నిరవధిక సమ్మె

### - పొర్లుదండాలతో వినూత్నంగా నిరసన

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్, అవుట్సోర్సింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు సంఘాలు జేఏసీగా ఏర్పడి చేపడుతున్న సమ్మె ఏడవ రోజు చేరుకుంది. గురువారం కలెక్టరేట్ ఎదుట వర్కర్లు పొర్లుదండాలతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాయూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ వర్కర్లకు టైం స్కేల్ వేతనాలు చెల్లించాలని, గిరిజన హాస్టల్ వర్కర్లకు 7 నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారని డిమాండ్ చేశారు. అదేవిధంగావేతనాలు తగ్గించే జీవో నెంబర్ 64 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు తొడసం వసంత్ రావ్, కోశాధికారి మరప రాంబాయి, యూనియన్ ఉపాధ్యక్షులు అరికెలకోటయ్య, యూనియన్ నాయకులు సదాశివ్ లక్ష్మణ్ భారత్ తదితరులు పాల్గొన్నారు.








కొమురం భీం చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న దివ్యాంగులు, వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

# పెన్షన్లు పెంచి ఇవ్వాలని రాస్తారోకో..

**కౌటాల, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దివ్యాంగులకు, వృద్ధులకు,వితంతువులకు పెన్షన్ పెంచుతామని మాట ఇచ్చిందని కానీ అప్పటినుండి ఇప్పటివరకు పెన్షన్ మాత్రం పెంచడం లేదని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. మధ్యాహ్నం దాదాపు గంట పాటు దివ్యాంగులు వితంతువులు వృద్ధులు రోడ్డుపై బైఠాయించి వెంటనే రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పడానికి తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దివ్యాంగులు వృద్ధులు వితంతువులను ఇబ్బందులకు గురి చేస్తే వారికి పాపం తగలకపోదని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నక్క పెద్ద శంకర్ అన్నారు. రాస్తారోకోతో ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయాయి విషయం తెలుసుకున్న ఎస్ఐ చంద్రశేఖర్ ఏఎస్ఐ దేవి సింగ్ తో పాటు పోలీసులు పంపించి వారిని అక్కడ నుంచి పక్కకు జరపడంతో వాహనాల రాకపోకలు కొనసాగాయి. ఈ రాస్తారోకోలో దాసరి విటల్ గౌడ్,లంబడి గణపతి, పోల్కు దుర్గ, బురుస మొండి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్వోకు వినతి..

**దిలావర్పూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

దివ్యాంగులతో పాటు చేయూత పెన్షన్ దారులకు పింఛన్ పెంచి ఇవ్వాలని గురువారం దిలావర్పూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అంతకుముందు పెన్షన్ దారులు, వికలాంగులు మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందకుమార్ మాదిగ మాట్లాడుతూ, శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ వికలాంగులకు రూ 6 వేలు, చేయూత పెన్షన్ దారులకు రూ 4 వేలకు పెంచి ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారని అన్నారు. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వము పెన్షన్ దారుల విషయంలో ఎలాంటి స్పందన లేకుండా నడుస్తున్నదని, దీనికి ప్రతిపక్షం కూడా పట్టించుకోలేదని తెలిపారు. పెన్షన్ పెంపు కొరకు వికలాంగుల వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాటం చేయనున్నారని తెలిపారు. ఇందులో సాయిచంద్ మాదిగ, బరకుంట సాగర్ మాదిగ, బరకుంట ముత్యం మాదిగ, గజేంద్ర మాదిగ, మండల ఇన్చార్జ్ నామత్కార్ లక్ష్మణ్ మాదిగలు పాల్గొన్నారు.

## బెల్టులు, టైలు అందజేత

**దహెగాం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



దహెగాం మండలం ఒడ్డుగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల పేరును ముద్రించిన మధ్యాహ్న భోజన ప్లేట్స్, బెల్టులు, టైలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దహెగాం మండల విద్యాధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంజంపల్లి రమేష్, ఉపాధ్యాయులు రాంచంద్రం, ప్రియదర్శిని, సిఆర్పి అశోక్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ళు జైలు శిక్ష 20 వేల రూపాయల జరిమానా

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి ఫోక్సో కేసు కింద 20 ఏళ్ళు జైలు శిక్ష, 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని ఓ మండలానికి చెందిన బాధిత మైనర్ బాలిక (8) తన అమ్మతో పాటు అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటుంది. వీరి ఇంటి పరిసర ప్రాంతంలో ఉండే రామేశ్వర్ (23) అనే వ్యక్తి గతంలో ఆ సదరు బాలికను మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ బాలిక తనకు కడుపునొప్పి విపరీతంగా వస్తుందని తన తల్లికి తెలపటంతో బాలికను అడుగగా తనపై జరిగిన లైంగిక దాడికి సంబంధించిన వివరాలు తెలిపింది. ఇట్టి వివరాలతో బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జైనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన అప్పటి జైనూర్ ఎస్ఐ సందీప్ దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరచగా పి.పి జగన్మోహన్ రావు, సి.డి.ఓ అండ్ లైజనింగ్ ఆఫీసర్ పి.రాంసింగ్ ఏఎస్ఐ, సాక్షులను హాజరు పరచగా జడ్జి సాక్షులను విచారించి నేరం రుజువు కావడంతో నిందితుడు రామేశ్వర్ కు 20 ఏళ్ళు జైలు శిక్ష, 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత డిఎస్పీ చిత్తరంజన్, జైనూర్ సిఐ రమేష్, జైనూర్ ఎస్సై రవికుమార్, కోర్టు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## విద్యుతాఘాతంతో ఒకరు మృతి

**దహెగాం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



విద్యుత్ షాక్ తగిలి ఒకరు మృతి చెందినట్లు దహెగాం ఎస్ఐ విక్రమ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం దహెగాం మండలంలోని పీకల గుండం (చర్ర్రి గూడెం) గ్రామానికి చెందిన గోమాస పోశం (60) వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి నీళ్ల పెడమని కరెంట్ తీగలు తగిలించే క్రమంలో ప్రమాదవశాస్తు తీగ తగిలి పొలంలో పడిపోయాడు. అక్కడే ఉన్న అతనికి భార్య పక్క పొలంలో ఉన్న సురేందర్‌ని పిలిచి కరెంట్ తీగ తొలగించి వెంటనే ఇంటికి తీసుకెళ్లి చూడగా మరణించి ఉన్నట్లు తెలిపారు. మృతుని కుమారుడు గోమాస అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు నారాయణ విద్యార్థి ఎంపిక

**నస్పూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



ఈనెల 26 నుంచి కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లాలో జరుగనున్న జాతీయ స్థాయి పెన్‌కాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు మంచిర్యాల నారాయణ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కామిడి హ్రిద్య ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నామని, క్రీడల వల్ల విద్యార్థుల మానసిక, శారీరక స్థితి అభివృద్ధి చెందుతుందని, క్రీడలతో భవిష్యత్తులో విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడానికి, మంచి ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు.

## రైళ్లు, ప్రాజెక్టులు కాదు..

# రైతులకు యూరియా ఇప్పించండి

**కౌటాల ,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



రైతులకు కావాల్సింది ఇప్పుడు యూరియా ఆని రైళ్ల ప్రాజెక్టులు వద్దని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య అన్నారు.మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు రైతులతో కలిసి ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి అన్నం పెట్టే రైతు గోస పడుతుంటే పట్టించుకోకుండా నాయకులు రైళ్ళు ప్రాజెక్టులు అని కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు రైతులు ఎరువుల కోసం రోడ్ ఎక్కిన రోజులు లేవని ఆయన గుర్తు చేశారు. రైతులకు సరిపడా యూరియా అందించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. రైతులను రాత్రింబవళ్లు నానా ఇబ్బందుల గురి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నాయకులు తప్పు చేస్తున్నారని ఆలోచన కూడా రాకపోవడం చాలా బాధాకరం అన్నారు. వెంటనే రైతులకు ఎరువులు కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎం ఆర్ ఐ దిలీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు మడావి రేణుక,మెరుపల్లి బ్రహ్మయ్య,ఆదె శ్రీనివాస్ లహంచు, మాజీ ఎంపిటిసిలు మనీష్, వసంతరావులతో పాటు మండలంలోని రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి వనరుల వివరాలు యాప్‌లో నిక్షిప్తం చేయాలి

**నస్పూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలోని అన్ని సాగునీటి వనరుల వివరాలు యాప్‌లో నిక్షిప్తం చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.పూర్ణచంద్ర రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 7వ చిన్న తరహా నీటి వనరుల గణనలో భాగంగా మంచిర్యాలలోని 3 చెరువులకు సంబంధించి క్షేత్రస్థాయిలో వివరాలు, ఫోటోలను యాప్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని సాగునీటి వనరుల వివరాలను యాప్ లో నమోదు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు గురువయ్య, సురేష్ కుమార్, మండల సహాయ గణాంక అధికారులు హన్మోహన్, సురేందర్‌లు పాల్గొన్నారని తెలిపారు.

# రోడ్డుకు మరమ్మతులు

**తిర్యాని,సెప్టెంబర్18,ప్రభాతవార్త**



తిర్యాని మండల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యలను గమనించి అనీల్ అన్న యువసైన్యం ఆధ్వర్యంలో గురువారం రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు.రోడ్లు పై ఏర్పడిన గుంతలను వాహనదారులకు, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిమెంట్ కంకర తో నింపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ మాట్లాడుతూ తిర్యాణి మండల ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సహాయపడేందుకు అనిల్ అన్న యువసైన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.సామాజిక సేవ నే మా ధ్యేయంగా ప్రజల కష్టాలను తీర్చడంలో మా యువసైనికులు ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.త్రీ ఇంక్లైన్ నుండి తిర్యాణి రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయినప్పటికీ, పనులు ప్రారంభించేందుకు కొంత సమయం పడుతుందన్న కారణంగా, ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తాము స్వయంగా ఈ మరమ్మత్తులు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తరి సాగర్ నాయకులు పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, బుద్దె విజయ్, ఆత్రం వినోద్, కిసాన్ సెల్ అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పడగల అమర్, యూత్ అధ్యక్షులు పున్నం హారీష్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కెనపల్లి సాయికిరణ్,అన్నం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం చేపడుతున్న చర్యలపై విద్యార్థులకు అవగాహన

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**



ప్రస్తుత కాలంలో మహిళల భద్రత కోసం చేపడుతున్న చర్యలపై షీటీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మహాత్మ జ్యోతి బాపూలే బాలుర జూనియర్ కాలేజ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్‌ఛార్జ్ ఎస్సై బిక్కాలాల్ విద్యార్థినులకు షీ టీం యొక్క పనితీరు, లక్ష్యాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్‌తో పాటు పలు అంశాలపై విపులంగా వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఏవైనా వేధింపులు, సమస్యలు ఎదుర్కొంటే షీ టీం హెల్ప్‌లైన్ 8712670564, డయల్ 100, స్థానిక పోలీసు స్టేషన్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత, ఎస్సై బిక్కులాల్, షీ టీమ్ సభ్యులు స్వప్న, రజిని, దినేష్ పాల్గొన్నారు.



# యూరియా, రోడ్డు సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

**చింతలమానేపల్లి, సెప్టెంబర్18, ప్రభాతవార్త**

చింతలమానేపల్లి మండలంలో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచన మేరకు ఆయన వర్గీయులు మండలంలోని పలు గ్రామాల రైతులతో కలిసి రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేసి రైతుల కష్టాలను తొలగించాలని కోరుతూ గురువారం తహశీల్దార్ వెంకటేశ్వరావు కు వినతి పత్రం అందజేశారు.అంతకంటే ముందు శివాజీ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కోనేరు కోనప్ప వర్గీయులు మాట్లాడుతూ కర్జవెల్లి నుండి గూడెం రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. రెండు నెలలు గడుస్తున్నప్పటికి చింతలమనెపల్లి నుంచి 20 కిలోమీటరు దూరంలో ఉన్న గూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అధికారంలో ఉన్న నాయకులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజక వర్గానికి వందే భారత్ రైలు వస్తుంది కాని.గూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు రాదా అన్నారు.సమస్యను పరిష్కారం చేయకపోతే పెద్దయెత్తున ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వర్గీయులు మాజీ ఎంపీపీ డుబ్బుల వెంకయ్య,మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ నాజీం హుస్సేన్, మాజీ సర్పంచ్ డోకే రాజన్న రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసిలు జాబరి రాజన్న, డోకే నారాయణ, డోకే శీను, నీలాగౌడ్, బోర్కుట్ సోమయ్య, విగ్నేష్, అంజన్న, రైతులు, కోనేరు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పోచ్చెర జలపాతంలో

# బోటింగ్ పరిశీలన

**బోథ్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త**

బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతంలో గురువారం అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్ ఆధ్వర్యంలో కోయాన రాఫ్టింగ్ శిక్షకుల చేత బోటింగ్ సాధ్యసాధ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ప్రకృతికి నిలయం పొచ్చెర జలపాతం అని తెలిపారు. అలాగే అపార జల వనరులను కలిగి ఉన్న ఈ ప్రాంతం వద్ద పర్యాటక రంగంగా మరింతగా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దృష్టి సారించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మహారాష్ట్రలోని మహాబలేశ్వర్ ప్రాంతానికి చెందిన కోయానా రాఫ్టింగ్ సంస్థ చేత జలపాతం వద్ద బోట్ రఫ్టింగ్ వీలయ్యే అవకాశాన్నిపరిశీలించినట్లు పేర్కొన్నారు. పొచ్చెర జలపాతం నుండి కుప్టి వరకు బోటింగ్ ద్వారా ప్రవాహంలో ప్రయాణించారు.ముఖ్యంగా ఈ విషయాన్ని గూర్చి జిల్లా డిటిపిసి కమిటీ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ఎఫ్ఆర్ఓ సంతోష్, పాత్రికేయు లు, మల్లేష్, దాసరి పురుషోత్తం, నల్ల చంద్రకాంత్ రెడ్డి, ప్రకృతి ప్రేమికుడు, షేక్ అలీ, వెండి పృథ్వి, అబ్దుల్ రావుఫ్, కోయానా రాఫ్టింగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

